# ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు



67వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో

## • ముగింపు వేడుకల్లో పాల్గొన్న డీఈవో నరహరి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 15 : మండలంలోని సోలీపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన 67వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో నరహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను సోలీపూర్‌లో నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయం సాధించిన జట్లకు ఆయన అభినందనలు తెలిపారు. త్వరలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

### విజేతలు వీరే..

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ స్థానం ఆదిలాబాద్, ద్వితీయ స్థానంలో రంగారెడ్డి, తృతీయ స్థానంలో వరంగల్ జట్లు, బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో మహబూబ్‌నగర్, ద్వితీయ స్థానంలో హైదరాబాద్, తృతీయ స్థానంలో నల్గొండ జట్లు గెలుపొందాయి. గెలుపొందిన వీరికి బహుమతుల ప్రదానం చేశారు.

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బాలుర, బాలికల జట్లు..

బాలికల విభాగంలో మహబూబ్‌నగర్‌కు చెందిన అనిత, హేమలత, శ్రావణి, మాధవి, హైదరాబాద్‌కు చెందిన కీర్తన, అర్చన, క్రిషిత, నల్గొండకు చెందిన వైష్ణవి, సంజన, రంగారెడ్డికి చెందిన స్రవంతి, మెదక్‌కు చెందిన స్రవంతి, వరంగల్‌కు చెందిన అనిత జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో ఆదిలాబాద్‌కు చెందిన నరేశ్, నవీన్, సంపత్‌నాయక్, అంజన్న, రంగారెడ్డికి చెందిన శ్రవణ్‌కుమార్, సురేశ్, సాయికుమార్, వరంగల్‌కు చెందిన గణేశ్, పండు, మహబూబ్‌నగర్‌కు చెందిన పవన్, నల్గొండకు చెందిన దత్తు, హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్ జాతీయ ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి, టోర్న మెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మన్నెం, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం అజీమ్ పాషా, టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకులు నర్సింహయాదవ్, శ్యాంప్రసాద్, రాష్ట్ర టీజీపీఈటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, ఉమ్మడి జిల్లా ఖోఖో కార్యదర్శి విలియం, పీఈటీలు అరుణ్, దేవేందర్, ఈశ్వరమ్మ, నిరంజన్‌గౌడ్, తిరుమతి, శ్రీనివాసులు, వెంకట్, వహీద్, రాంమోహన్, గోవింద్, కురుమయ్య, పీడీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 15: మండలంలోని సల్కెలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, వార్డు సభ్యుడు నర్సింహులుతోపాటు మరికొంత మంది వివిధ పార్టీల నాయకులు హైదరాబాద్‌లోని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి వలసలుగా వస్తున్నారని, పార్టీలో కొత్త, పాత తేడా లేకుండా పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో వివిధ పార్టీల నాయకులు ఆంజనేయులు, దేవేందర్, సం పంగి, రాములు, మంగనూరు ఆంజనేయులు ఉన్నారు.

## యువకుడిని సన్మానించిన మంత్రి

గోపాల్‌పేట, అక్టోబర్ 15 : మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన చిట్టి రాజుల లింగస్వామి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైయ్యాడు. ఆదివారం ఆయనను వనపర్తి కాంప్ కార్యాలయంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శాలువాతో సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. పట్టుదలతో కష్ట పడితే ఏదైనా సాధించగలమన్నారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాజేశాచారి, గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# దసరా మహోత్సవాలకు అంకురార్పణ

■ శ్రీశైలంలో శైలపుత్రిగా దర్శనమిచ్చిన భ్రామరి ■ భృంగివాహనంపై ఆసీనులైన ఆదిదంపతులు





శ్రీశైలంలో శైలపుతిదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు

శ్రీశైలం అక్టోబర్ 15 : శ్రీశైల మహాక్షేత్రంలో దసరా మహోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆదివారం ఉదయం పసుపు కుంకుమ, పూలు పండ్లతో ఆలయ ముఖద్వారం నుంచి ఆలయ ప్రవేశం చేసి ప్రదక్షిణలు చేశారు. అనంతరం అర్చక వేదపండితులు అమ్మవారి యాగశాల ప్రవేశం గణపతిపూజ, అఖండదీపస్థాపన, దీక్షా సంకల్పం, ఋత్విగరణం, మండపారాధన, చతుర్వేద పారాయణాలు, చండీ సప్తశతీ, మహావిద్య పారాయణ కార్యక్రమాలు జరిపించారు. అదేవిధంగా స్వామివారి ఆలయ యాగశాల ప్రవేశం, శివసంకల్పం, గణపతి పూజ, చండీశ్వర పూజ, వాస్తు పూజ, రుద్రకలశ స్థాపన, స్వామివారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం తోపాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి సువాసినీ పూజ, కాళరాత్రిపూజలతో తొలిరోజు నవరాత్రి మహోత్సవం శాస్త్రోక్తంగా జరిపించినట్లు ఆలయ స్థానాచార్యులు పూర్ణానంద ఆరాధ్యులు తెలిపారు. లోక కల్యాణం కోసం జరిపే నవరాత్రి మహోత్సవాల వల్ల దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడి పంటలు బాగా పండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని మహాసంకల్పాన్ని ఋత్వికలు పఠించారు.


### శైలపుత్రిదేవీగా దర్శనం

దేవీశరన్నవరాత్రి మహోత్సవల్లో భాగంగా తొలి రోజు ఉత్సవం వైభవంగా సాగింది. ఆదివారం భ్రామరీ అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శైలపుత్రి రూపంలో అలంకరించి విశేష పూజలు చేశారు. దేవీ ద్విభుజాలు కలిగి కుడి చేతిలో త్రిశూలం, ఎడమ చేతిలో కమలం ధరించి వృషభ వాహనంపై దర్శనమిచ్చింది. సతీదేవి ఉత్తర జన్మలో పర్వతరాజు అయిన హిమవంతుడికి పుత్రికగా జన్మించడం వల్ల శైలపుత్రిగా పేరుపొందింది. ఈదేవిని పూజించడం వల్ల విశేష ఫలితాలతోపాటు సర్వత్రా విజయాలు వరిస్తాయి. అనంతరం అక్క మహాదేవి అలంకార మండపంలో శ్రీభ్రామరి సహిత మల్లికార్జునుడు భృంగివాహనాన్ని అధిష్ఠించి భక్తులను కటాక్షించారు. స్వామిఅమ్మవార్లుకు ప్రత్యేక అలంకరింపజేసి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా స్వామిఅమ్మవా ర్ల ఉత్సవ మూర్తులు గంగాధర మండపం నుంచి మొదలుకొని నంది మండపం వరకు, నంది మండపం నుంచి బయలు వీరబద్రస్వామి వరకు విహరిస్తూ భక్తాదులను కరుణించారు. గ్రామోత్సవంలో నాదస్వరం, మహిళా,పురుష వీరగాని కన్నడ జానపద కళాప్రదర్శన, రాజభటుల వేషాలు, కేరళ వారి కథకళి వేషాలు, తప్పెట చిందు, లంబాడి నృత్యం, కాళికా నృత్యం, చెక్కభజన, కోలాటం, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లగ్రోవి, త్రి శూలం, జేగంట, కురవడోలు, కొమ్ము, నందికోలు సేవ మొదలగు వివిధ రకాల విన్యాసాలతో ఆద్యాంతం కనులపండువగా సాగింది. కార్యక్రమంలో చైర్మన్ రెడ్డి వారి చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు దంపతులు, ధర్మకర్తలమండలి సభ్యులు మఠం విరూపాక్షయ్యస్వామి, విజయలక్ష్మి, కనకదుర్గ,మేరాజోత్ హనుమంత్ నాయక్, మధుసూదన్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మరాజు, ఏఈవోలు మోహన్, హరిదాస్, ఫణిధర్, పర్యవేక్షకులు స్వాములు, రవి, అర్చకులు పాల్గొన్నారు.

# మొదటిరోజు శైలపుత్రిదేవీగా..


○ జోగుళాంబాదేవి దర్శనం

○ వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



శైలపుత్రి దేవి అవతారంలో దర్శనమిస్తున్న జోగుళాంబాదేవి

అలంపూర్, అక్టోబర్ 15 : అలంపూరు జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఆరంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆలయంలో మహా మంగళ హారతి అనంతరం అమ్మవారి ఆలయం నుంచి అర్చకులు, సిబ్బంది, భక్తులు మంగళ వాయిద్యాలతో స్వామివారి ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం మహోత్సవ రక్షణార్థం త్రిశూలంతో అమ్మవారి ఆలయానికి చేరుకొని యాగశాల ప్రవేశం చేసి పదిగంటలకు చండీహోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి యాగశాలలో అంకురారోపణం, భేరి పూజ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు ధ్వజారోహణ, అనంతరం బలిహరణ గావించారు. ఆలయ ఈవో పురేందర్‌కుమార్, పాలక మండలి సభ్యులు, అర్చకులతో కలిసి అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో పట్టువస్త్రాలు సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను రంగురంగుల విద్యుద్దీపాలు, రకరకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ బుల్లితెర నటుడు రచ్చ రవి, నీటిపారుదల శాఖ మాజీ మంత్రి సుదర్శన్, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. కాగా మొదటిరోజు జోగుళాంబా దేవి శైలపుత్రి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. పర్వతరాజు హిమవంతుడి పుత్రికే శైలపుత్రి. కుడిచేతిలో త్రిశూలం, ఎడమ చేతిలో పద్మాన్ని ధరించి శైలపుత్రి నామంతో పిలవబడుతున్న ఈ దేవిని పూజించడం వల్ల విజయోత్సాహం కల్గుతుందని అర్చకులు తెలిపారు. అమ్మవారికి కొలువు పూజ, కుమారి సువాసిని పూజలు, మహా మంగళహారతి, నీరాజన మంత్రపుష్పములుగా వించారు. రాత్రి 8:30 గంటలకు ప్రసాద వితరణతో పూజా కార్యక్రమాలు ముగిశాయి.



ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

# బీఆర్ఎస్‌లో చేరిన పెబ్బేరు నాయకులు

పెబ్బేరు, అక్టోబర్ 15: పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని ఆపార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్ర మోద్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సమక్షంలో పెబ్బేరు నాలుగో వార్డు చెందిన వివిధ పార్టీలకు చెందిన వందమంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్ర పాలనలో రాష్ట్రం ఎంతో ముందడుగు వేసిందని అన్నారు. మూడోసారి కూడా బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, శివసాయి యూత్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్క రించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా 30మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, నాయకులు సాయినాథ్, దిలీప్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ప్రమోద్‌రెడ్డి